# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 18 | మార్చి | 2025 | పేజీలు : 17




సీపీ ని మర్యాద పూర్వకంగా కలసిన నూతన క్రైమ్స్ డీసీపీ

2 లో






# ప్రైవేటు వైద్యం భలే పసందు

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్
- అర్హత లేని డాక్టర్లు, ఏఎన్ఎం సర్టిఫికెట్ కూడా లేని కాంపౌండర్స్
- బోర్డుపై డాక్టర్ పేరు ఒకటి వైద్యం చేసేది మరొకరు
- ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న జిల్లా వైద్యాధికారులు

తొర్రూర్ మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణ కేంద్రంలో రోజురోజుకు పుట్టగొడుగుల్లాగా ప్రైవేట్ హాస్పిటల్స్ పుట్టుకొస్తున్నాయి, హాస్పటల్ కు ఉండవలసిన కనీస అర్హతలు లేకున్నా, క్లినిక్లను తలపించే విధంగా, ఇరుకు మిగతా 2లో..

- ప్రజల ప్రాణాలకు ప్రమాదం జరిగితే, రక్షణ ఎవరు?
- కనీస అర్హత లేని ప్రైవేట్ హాస్పిటల్స్ ను సీజ్ చేయాలని డిమాండ్
- ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని కోరుతున్న స్థానికులు

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు 40 లక్షల ప్రమాద బీమా పథకం అమలు

సింగరేణి సంస్థ, పిఎన్ బి బ్యాంక్ మధ్య కుదిరిన ఒప్పందం

2 లో



## గూడూరులో ఘోర రోడ్డు ప్రమాదం

రోడ్డు ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగి మృతి



5 లో



5 లో

## ఆయిల్ పామ్ సాగు అధిక లాభ దాయకం

టన్నుకి రూ.20850 ధర పలకడంతో రైతు హర్షం

జిల్లాలోనే మొదటి సాగు,దిగుబడి

## విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



4 లో

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన


**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**పైలెట్ ప్రాజెక్టు కింద**

**5 ప్రాథమిక పాఠశాలలో**

**ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం**

గోవిందరావుపేట, మార్చి 17 (మేజర్ న్యూస్ సూర్య): ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభ తరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం గోవిందరావుపేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)తో విద్య బోధనను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున



రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో సోమవారం నుండి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించిన కలెక్టర్పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100% ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చనీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇష్ట గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.

అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కెజివిబి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పాణిని, డా.శ్రీనివాస్, డా. జయప్రద, ఎంఈఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏఎంఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల, విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రైవేటు వైద్యం భలే పసందు

మొదటి పేజీ తరువాయి..

గదులలో, వైద్యం చేస్తున్నారు, డాక్టర్ ఎవరో కాంపౌండర్ ఎవరో తెలియని పరిస్థితిలో, ఉండడం మూలంగా వచ్చే పేషెంట్లు ఆందోళన చెందుతున్నారు. బోర్డుపై ఒక డాక్టర్ పేరు చూసేది మరొకరు గా, ఉండడంతో, వైద్యం చేయించుకోవాలంటే, ప్రాణాలను అరిచేతులు పెట్టుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదని ప్రజలు ముచ్చటిస్తున్నారు. అర్హత లేని డాక్టర్లు, కనీస వసతులు లేని గదులలో వైద్యం చేస్తుంటే, జిల్లా వైద్యాధికారులు మాత్రం, కళ్ళున్న కబోజి లాగా చూస్తుండడం చర్చని అంశంగా మారింది. ఇలాంటి ప్రైవేటు దావఖానలాను ఎప్పుడు కూడా తనిఖీలు చేయకుండా, వారిచ్చే మామూళ్ల మత్తులోనే అధికారులు ఉండడమే దీనికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు కనీస రక్షణ కూడా లేకుండా పోయిందని, వారికి ఇష్టం వచ్చిన మందులను పేషెంట్లకు అంటగాడుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లను తనిఖీ చేసి, చర్యలు చేపట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

## సీపీ ని మర్యాద పూర్వకంగా కలసిన నూతన క్రైమ్స్ డీసీపీ

హనుమకొండ, మార్చి 17 ,మేజర్ న్యూస్ సూర్య; వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డిసిపీగా బాధ్యతలు చేపట్టిన బి జనార్దన్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు 40 లక్షల ప్రమాద బీమా పథకం అమలు

**సింగరేణి సంస్థ, పిఎన్ బి బ్యాంక్ మధ్య కుదిరిన ఒప్పందం**

గణపురం మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య:సింగరేణి సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమాద వశాత్తు అనుకోని ప్రమాదం సంభవిస్తే 40 లక్షల ప్రమాద బీమా అందించేందుకు సింగరేణి సంస్థ పిఎన్బి పంజాబ్ నేషనల్ బ్యాంక్ తో ఒప్పందం కుదుర్చుకుంది . సోమవారం మండలంలోని సింగరేణి కార్యాలయంలో సింగరేణి అధికారులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్యాంక్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకి పంజాబ్ బ్యాంక్ సర్కిల్ హెడ్ సుజిత్ , భూపాలపల్లి పీఎన్బీ మేనేజర్ ప్రమోద్ , గే ఓసీ-3 ప్రాజెక్ట్కు చెందిన కాంట్రాక్టర్లు హాజరయ్యారు.ఈ సమావేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం రూ. 40 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయగా ఈ పథకం ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులకు విధి నిర్వహణ సమయంలో అనుకోని ప్రమాదాలు సంభవించిన సందర్భంలో ఈ బీమా ద్వారా ఆర్థిక సాయం అందుతుందన్నారు.పీఎన్బీ అధికారులు ఈ పథకం పై వివరించి, కాంట్రాక్టర్లకు అవసరమైన మార్గదర్శకాలను సూచించారు ఈ సందర్భంగా ప్రమాద బీమా క్లెయిమ్ ప్రక్రియ, పాలసీ ప్రయోజనాలు, నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు. సింగరేణి మేనేజ్మెంట్ పక్షాన మేనేజర్ శ్రీ భాను ప్రసాద్ , వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ , డిప్యూటీ పర్సనల్ మేనేజర్ క్రాంతికుమార్ , సమావేశంలో పాల్గొని పీఎన్బీ అధికారులతో సమన్వయం చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని అమలు చేస్తున్న ఈ ప్రమాద బీమా పథకం ద్వారా ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.





ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై

## పత్యేక దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్**



వరంగల్ టౌన్, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కారనిమితం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. మొత్తం 88 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, బయలజిస్ట్ మాధవ రెడ్డి ,హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా వాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి తో కలసి ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూదరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం మహబూ బాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తనకు వివాహమై ఇద్దరు పిల్లలు నాపై ఆధారపడి ఉన్నారని, తను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే నాకు ఆసరా అని కానీ నా ఇద్దరు పిల్లలతో ఆసరా పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతున్నానని బ్రతుకు దెరువుకు, ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని 4వ వార్డు గాందీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య గుమ్మూనురు శివారు లోని 287 సర్వే నందు ఉన్న తన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిలో మునిసిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతలు తీస్తున్నారని తనకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రయివేటు విద్యాసంస్థలలో బెస్ట్ ఆవేలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బిల్స్ రావడం లేదని ఇంటికి పంపించారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య దంతాలపల్లి సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండడం వలన దగ్గర్లోని నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అట్టి షాపును తరలించి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన (69 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు**



ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 17 (మేజర్ న్యూస్: ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికా రులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పా టు చేసిన ప్రజావాణి సందర్బంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సం బంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి ఫిల్టర్ బెడ్ ఈ ఎస్ ఎల్ ఆర్ ల పరిశీలన**

**నీటి సరఫరా తీరును అడుగి తెలుసుకున్న మేయర్ కమిషనర్**





హనుమకొండ, మార్చి 17 ,మేజర్ న్యూస్ సూర్య: వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.సోమవారం బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ బాలాజీ నగర్, ఖాజీపేట విష్ణుపురి సోమిడి లో గల ఈ ఎస్ ఎల్ ఆర్ ల ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్ లు వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా తీరు శుద్దీకరణ విధానం ను ఫిల్టర్ బెడ్ నుండి ఎన్ని ప్రాంతాలకు నీరు సరఫరా జరుగుతుందని అధికారులను అడిగి తెలుసు కున్నారు. వడ్డేపల్లి జంక్షన్ కు చేరుకొని జంక్షన్ విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి ఎన్ జీ ఓస్ కాలనీ వైపు ప్రజల సౌకర్యార్థం రోడ్ కు అడ్డం గా ఉన్న ఎలక్ట్రికల్ పోల్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపూరి లోని ఈ ఎస్ ఎల్ ఆర్ లను సందర్శించి స్థానిక కార్పొరేటర్ ను నీటి సరఫరా తీరు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బల్దియా కాకుండా ఇతర డిపార్ట్మెంట్ వారు అభివృద్ధి పనులు చేపట్టే క్రమం లో బల్దియా నుండి ఎన్ ఓ సి పొందిన తర్వాతే పనులు చేపట్టేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం సోమిడి రోడ్డులో వాటర్ సప్లై సరఫరా తీరును పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ విజయ శ్రీ రజాలే, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, ఈ ఈ లు మహిందర్ ,మాధవి లత ,డి ఈ లు సారంగం ,కార్తీక్ రెడ్డి, ఏ ఈ సరిత తదితరులు పాల్గొన్నారు



## ఇంటర్మీడియట్ పరీక్షల సరళి ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



జనగామ అర్బన్, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని సోమవారం ధర్మకంచ లోని గల ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును తెలుసు కున్నారు పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్



హనుమకొండ ,మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీగా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ఐ బ్యాచ్కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్ధన్కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీగానియామకమయ్యారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.మొత్తం94 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరఖాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటు తదితర అంశా



లపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే స్పందించాలి

### ప్రజావాణి కి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: ప్రజల నుండి వచ్చే ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు.అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు.అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు.కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తుందని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేయించాలని చేసిన దరఖాస్తును చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు.మల్హార్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు.



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్. మేనేజర్ తప్పిదం వల్లరుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును చర్యలు నిమిత్తం ఎల్డిఎం కు ఎండార్స్ చేశారు.భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం చేపట్టిన తనకు నీటి సౌకర్యం లేక వేరే గ్రామం నుంచి నీళ్లు తేవాల్సిన పరిస్థితి వచ్చిందని తనకు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ చర్యలు నిమిత్తం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కి ఎండార్స్ చేశారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షలకు విద్యార్థులు బాగా ప్రిపేర్ కావాలి



జనగామ అర్బన్, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్ష లు జరగనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా లో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు ప్రతి విద్యార్థి హాజరయ్యేలాగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పరీక్షలు అంటే భయం లేకుండా విద్యార్థులు అన్ని పరీక్షలను రాసే విధంగా చూసుకోవాలని సూచించారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యం పైన కూడా తగిన శ్రద్ధ వహించాలని తగినంత వ్యాయామం, మంచి పోషకాహారం, నిద్ర కూడా తగినంత ఉండేవిధంగా జాగ్రత్త పడాలని సూచించారు. పరీక్షలకు వెళ్లబోయే చివరి వారం రోజులలో కొత్త విషయాలు చదవకుండా, చదివిన విషయాలని మళ్ళీ మళ్ళీ పునఃశ్చరణ చేసుకోవాలన్నారు .ప్రతి విద్యార్థి పరీక్ష కు హాజరు అయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్ లు,పేరెంట్స్ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతీ మండలం నుండి టాప్ స్కోర్ సాధించిన విద్యార్థి కి అలాగే...జిల్లా టాపర్ కు సైకిల్ ను బహుమానం గా

**ఆందోళన కు గురి కావద్దు**

**ఫలితాల్లో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు**

**మండల, జిల్లా స్థాయిలో బహుమానం**

**పరీక్ష లు అయిపోయే వరకు ప్రధానోపాధ్యాయులు,**

**టీచర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

ఇస్తామన్నారు . అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రివార్డులు , బహుమానాలు ఉంటాయని తెలిపారు. 100 శాతం సాధించిన పాఠశాలలకు కూడా ప్రత్యేక అవార్డులు ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. మీటింగ్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డి ఈ ఓ రమేష్,ఏసీజీ రవికుమార్, గౌస్య బేగం తదితరులు పాల్గొన్నారు.



# రబీ సీజన్లో ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

**జిల్లాలో 432ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల**

**ధాన్యం వచ్చే అవకాశం**

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17,మేజర్ న్యూస్ (సూర్య): 24-25, రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలనీ,జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందనిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల సన్నాహక సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ రానున్న మాసం నుండి ప్రారంభం కానున్న రబి ధాన్యం కొనుగోళ్ల కు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీలలో ఇప్పటికే కేటాయించిన కేంద్రాల నిర్వహణకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, వేసవి నేపథ్యంలో రైతులకు ఎలాంటి



ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు.కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు, ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలు సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.సివిల్ సప్లై, రెవెన్యూ, సహకార శాఖ, ఐకెపి, పోలీస్, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ, రవాణా శాఖ, లు సమన్వయంతో కలిసి పనిచేసే జిల్లా లక్ష్యం ప్రకారం చేరాలన్నారు. రైతులకు ధాన్యంకు సంబంధించి డబ్బులు వెంటవెంటనే జమ అయ్యే విధంగా వారి వివరాలు స్వీకరించాలన్నారు.జిల్లాలోని రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డిఎస్పి తిరుపతిరావు, డి ఎం కృష్ణవేణి, డి హెచ్ ఓ, మారియన్న, డి ఎం ఓ వెంకటేశ్వర్, మెప్మా పిడి విజయ, ఎల్ డి ఎం మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు





# ఆయిల్ పామ్ సాగు అధిక లాభ దాయకం



రేగొండ,మార్చి 17,మేజర్ న్యూస్ (సూర్య) : ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల అధిక లాభదాయకం ఉంటుందని రైతు ప్రభాకర్ రెడ్డి అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందజేసి ప్రతిష్టాత్మకంగా రైతులతో ఆయిల్ పామ్ పంటను సాగు చేయించారు. మొదటగా మండలంలోని



రూపిరెడ్డిపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగును బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనకున్న ఆరు ఎకరాలలో మూడు సంవత్సరాల ఐదు నెలల క్రితం వేశారు. ఇపుడు ఆ పంట కోతకు రాగా, టన్నుకు రూ.20850 ధర పలికింది. దీంతో ఒప్పందంలో భాగంగా మొక్కలను అందించిన సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధులు సోమవారం పంట చేను వద్దకు వచ్చి కొనుగోలు చేశారు. అత్యధిక ధరకు కొనుగోలు చేయడంతో రైతు ఆనందం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా రైతు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతుకు అధిక లాభదాయకం ఉంటుందని అన్నారు. కూలీల ఖర్చు లేకుండా ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం మంచిదన్నారు. తాను సాగు చేసిన పంటకు అధిక ధర పలకడంతో రైతు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రైతులు ఆయిల్ పామ్ మీద దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చునని సూచించారు.

## గూడూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**రోడ్డు ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగి మృతి**



గూడూరు మార్చి 17 మేజర్ న్యూస్( సూర్య ): గుర్తుతెలియని వాహనం ఢీకొని విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన గూడూరు మండలంలో బొద్దుగొండ గ్రామ శివారు జాతీయ ఎన్ హెచ్ 365 రహదారిపై సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మృతుడు తొర్రూరు మండలం పోలిపల్లి గ్రామానికి చెందిన తండా యాకస్వామి (40 ) గూడూరు మండలం భూపతి పేట గ్రామంలోని సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు గూడూరు మండలంలో ఒక అద్దె ఇంట్లో కుటుంబంతో సహా నివాసం ఉంటున్నాడు యాక స్వామి సోమవారం ఉదయం మహబూబాద్ కు వెళ్లి సాయంత్రం తిరిగి గూడూరుకు బైక్ పై వస్తుండగా బొద్దుగొండ శివారు జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని తల నుజ్జు నుజ్జు ఐ అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి భార్య సంధ్య ఒక కుమారుడు కూతురు ఉంది పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపడుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభను గుర్తిస్తున్న ఉపాధ్యాయులు



నెల్లికుదురు మార్చి17 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రతిభను గుర్తించడానికి ఉపాధ్యాయులు



## మండల విద్యాశాఖ అధికారి రాందాస్

## విద్యార్థులకుహానికలగకుండా రక్షించడంలో ముందుంటాం

## ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు

## ఆదర్శపాఠశాలలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు

వారి ప్రతిభను కనబరుస్తున్నారని, విద్యార్థులకు ఎటువంటి హాని కలగకుండా రక్షణ కల్పించడంలోపోలీసు రక్షణ వ్యవస్థ ఎల్లవేళలా కవచంలా ఉంటుందని విద్యార్థులు కేవలం విద్యనుఅభ్యసించడం దృష్టికేంద్రీకరించాలని మండల విద్యాశాఖ అధికారి రాందాస్,స్థానిక ఎస్సైసిహెచ్ రమేష్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ ఆధ్వర్యంలో వార్షిక దినోత్సవ(అన్యువల్ డే) వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరంమండల విద్యాశాఖ అధికారి,ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులుశ్రద్ధగా చదివిగురువుల నుండి విజ్ఞానాన్ని సంపాదించాలనిఅన్నారు.విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రతి పోటీలో ఉత్సాహంగా పాల్గొనాలనిఅన్నారు.రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనబరిచి అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సంపాదించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని కోరారు.

## 2024 25 సంవత్సరంలో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థి సింగరం దీక్షిత్

పాఠశాలలో జరిగే ప్రతి పోటీలోగెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా పాల్గొనే ఏకైక విద్యార్థిఎస్ దీక్షిత్ అనిపాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు అంజుమ్ సుల్తానాఅన్నారు.పాఠశాలలో జరిగిన వార్షిక దినోత్సవ వేడుకలు భాగంగాఅత్యధిక బహుమతులుకైవసం చేసుకున్న ఏకైక విద్యార్థిగా



మండల కేంద్రానికి చెందిన సింగరం నాగేంద్రప్రసాద్ స్వర్ణలత దంపతుల కుమారుడుఎనిమిదవ తరగతి(బి)సెక్షన్ చదువుతున్నసింగరం దీక్షిత్ విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు.ఎనిమిదవ తరగతి ఉపాధ్యాయురాలు అంజుమ్ సుల్తానా మాట్లాడుతూఎనిమిదో తరగతి సంవత్సరంలో మొత్తంగాఫస్ట్ ర్యాంక్ వచ్చినందుకుగాను,హాజరు శాతంలో మొదటి స్థానంలో నిలిచినందుకు,ఆంగ్ల భాషా దినోత్సవం లో క్విజ్ పోటీలో మొదటి స్థానం,వార్డ్ సెర్చ్ లో,స్టోరీ టెల్లింగ్ లో,స్పెల్ బి లో కేంద్ర ప్రభుత్వం అందించేవిద్యార్థిస్కాలర్షిప్ లో విజేతగా నిలిచిపాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలిచాడని అన్నారు.పాఠశాలలోనే కాకుండా పాఠశాల తరపున జిల్లా స్థాయి వరకుఎలో క్యుషన్, ఒలంపియాడ్ పోటీలలోపాల్గొన్నారు అనిపాఠశాల ఉపాధ్యాయులందరూ విజేతగా నిలిచిన దీక్షిత్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలోఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పి నవీన్ కుమార్,ఎల్ యుగంధర్,పి యుగంధర్,సతీష్,లక్ష్మణ్ సింగ్,షహనాజ్ ,చందు ,యాకాంబ్రం, కరుణశ్రీ,కుటుంబరావు,నాగ మోహన్, దేవేందర్, నూరుద్దీన్, సక్రం,రామనరసయ్య,కవిత,కొమురయ్య,సునీత,రాజ్యలక్ష్మి,అటెండర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరలో భక్తజన సందోహం

## నేడు రాత్రి రథోత్సవం



గీసుగొండ మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర 4వ రోజు వైభవంగా కొనసాగుతుంది.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.గంటల తరబడి వేచి ఉండి స్వామి వారిని దర్శించుకున్నారు.లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా నేడు రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు,అర్చకులు చక్రవర్తుల శ్రీనివాసచార్యులు, రామాచార్యులు,విష్ణు ఆచార్య తెలిపారు. రథోత్సవం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వారు పేర్కొన్నారు.రాత్రి 8గంటలకు ఉత్సవమూర్తులైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి,నీలాదేవి,భూదేవిలను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రథంలో కూర్చోబెట్టి గుట్ట చుట్టూ ఊరేగించనున్నట్లు వారు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై రథోత్సవంలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు.ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గీసుగొండ సీఐ ఎ.మహేందర్ తెలిపారు.



# పేదలు ఆక్రమిస్తే కేసులు, పెద్దలు ఆక్రమిస్తే ప్రేమలు

## సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేసి భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలి

## నర్సంపేట సిపిఎం మండల, పట్టణ కార్యదర్శులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్

నర్సంపేట, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోని సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేసి, అక్రమ నిర్మాణం చేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నర్సంపేట మండల తహసిల్దార్ (ఆర్ ఐ) కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేదవారికి ఒక న్యాయంగా ధనవంతులకు ఒక న్యాయంగా మున్సిపాలిటీ మరియు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు కోరబోయిన కుమారస్వామి,హన్మకొండ శ్రీధర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు పేదవారికి ఒక న్యాయంగా ఉన్నవారికి ఒక న్యాయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నర్సంపేట పట్టణంలో నిరుపేద కుటుంబాలు స్థలం కొనుగోలు చేసి నివాసం ఉండడానికి ఇల్లు కట్టుకుంటుంటే ప్రభుత్వ భూమి అని అనుమతులు లేవని ఆ ఇంటిని రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు కూల్చివేసిన ఘటనలు అనేకం ఉన్నాయి,మరి ఏకంగా ప్రభుత్వ భూమి 121 సర్వే నంబర్ లో ఓ ఉన్నత ప్రభుత్వ ఉద్యోగి వ్యక్తి రాత్రికి రాత్రి బోరు వేసి పిల్లర్స్ నిర్మిస్తే,అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఫిర్యాదు చేస్తే అధికారులు వచ్చి పనులు ఆపాలని చెప్పినప్పటికీ కూడా వారి మాటలను లెక్కచేయకుండా భూ కబ్జాదారులు ఈరోజు వరకు కూడా అలానే అక్రమ నిర్మాణం చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని అన్నారు. పేదోడు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే ఆగామేఘాలమీద రెవెన్యూ అధికారులు వచ్చి పేదోళ్లపై కేసులు పెట్టే రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఫిర్యాదు చేసిన ఈరోజు వరకు అక్రమ నిర్మాణాన్ని కూల్చేయకుండా వారిపై కేసులు నమోదు చేయకుండా పట్టించుకోకపోవడం వెనుక ఉన్న మతలాబు ఏమిటి అని ప్రశ్నించారు.అతను ఆర్థికంగా బలమైనటువంటి ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి అతని నుండి ముడుపులు



వస్తాయని ఉద్దేశంతో కాలయాపన చేస్తున్నారా అని ఆరోపించారు.పట్టణంలో ఇండ్లు లేనీ అనేకమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు కావాలని ఎన్ని సార్లు విన్నపాలు చేసిన కనీసం స్పందించని అధికారులు, పేదలు ఇంటి స్థలాలు కావాలని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే దాడులు చేసి కేసులు పెట్టే అధికారులు, ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే వారి మీద చర్యలు తీసుకోకుండా కేసులు పెట్టకుండా ప్రభుత్వ భూములను కాపాడకుండా భూకబ్జాదారులకు వంత పాడడం సరికాదని హితవు పలికారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సొంత భవనాలు నిర్మాణాలు లేక అద్దె భవనాలల్లో విధులు నిర్వహిస్తున్నారని, అనేక మంది నిలువ నీడ లేని పేదలు ఉన్నారని అన్నారు, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని 121 సర్వే నంబర్ లో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు జగన్నాథం కార్తీక్, ఐటిపాముల వెంకన్న, దాసరి నరేష్,జాటోత్ వీరన్న, పసునూరి మహేష్, రమేష్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## పంతిని గ్రామ మాజీ ఎంపీటీసీ సోమేశ్వరరావు కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

ఐనవోలు (సూర్య న్యూస్ మార్చ్ 17): వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపెల్లి సోమేశ్వర రావు మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వర్ధన్నపేట చైర్మన్ కన్నా రాజేష్ వేణుగోపాలరావు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



### జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్ లో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం.9:30 నుండి మద్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులను గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచిఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను తహశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు.చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్



ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు చెప్పారు. సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరీక్షలు ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, క్రైమ్ డిఎస్పీ నారాయణ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ

హనుమకొండ, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ నిర్వహించారు.సోమవారం హనుమకొండ లోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన, ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయ డంతో పాటు సూచనలు చేశారు. సమావేశంలో ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ సిరంగి విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి నేహాల్, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్యామ్ సుందర్ , సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి, నీటి పన్నుల సేకరణలో నిర్ధేశిత లక్ష్యాన్ని సాధించండి



### ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించండి

### రంజాన్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి

### గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ డాక్టర్ అశ్విని

### అశ్విని తానాజీ వాఖడ్ తో

### కలిసి అధికారులతో సమీక్షించిన మేయర్

వరంగల్ టౌన్ ,మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య; ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని అంకిత భావంతో సాధించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం మేయర్ జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడ్ తో కలిసి 2024 -25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని, రంజాన్ పండుగ సందర్భంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాట్లపై సమీక్షించి వేగవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్లు పన్నుల సేకరణ పై సర్కిళ్ల వారీగా సమీక్షిస్తూ 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 118.06 కోట్ల రూపాయల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటివరకు 51 శాతంతో 60. 17 కోట్ల రూపాయలు సేకరించడం జరిగిందని, నీటి పన్ను లక్ష్యం రూ 30.18 కోట్లు కాగా, కేవలం 79 లక్షల రూపాయలు సేకరించడం జరిగిందన్నారు.పన్నుల వసూళ్లకు కేవలం పక్షం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నదని పేర్కొన్నారు. కనీసం 85 శాతం పన్నుల సేకరణే లక్ష్యంగా అంకిత భావంతో సమష్టిగా కృషి చేయాలన్నారు.కాజిపేట్, కాశిబుగ్గ సర్కిళ్ల పరిధిలో ప్రతి సర్కిల్ నుండి గుర్తించిన వంద మంది బడా బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇదివరకు అందజేయడం జరిగిందని, పన్ను చెల్లించని పక్షంలో నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించి ప్రాపర్టీస్ లను సీజ్ చేయాలని ఆదేశించారు. కమర్షియల్,అపార్ట్మెంట్స్, రెసిడెన్షియల్ లలో పెండింగ్ లో ఉన్న నల్లా పన్ను చెల్లించని వారిని వెంటపడి సేకరించాలని ఆదేశించారు. మేయర్ గుండు సుధారాణి ఎల్ఆర్ఎస్ పురోగతిపై సమీక్షించగా జిడబ్ల్యుఎంసి పరిధిలో భూముల క్రమబద్దీకరణకు లక్ష దరఖాస్తులు రాగా వాటిలో 14, 088 మంది క్రమబద్ధీకరించుకొనుటకు ఫీజులు చెల్లించారని, 680 మందికి క్రమబద్ధీకరణ ధ్రువపత్రాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ కోరారు. 26 ఆగస్టు 2020 కు ముందు లేఅవుట్ చేసినవారు వాటిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, ఎల్ ఆర్ ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ముందుకు వచ్చి 25 శాతం రిబేట్ తో ఈనెల 31 తేదీలోగా ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా 10 ప్రాంతాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కేంద్రం నుండి ప్రతిరోజుఆర్పీలు ఫోన్ల ద్వారా ఎల్ఆర్ఎస్ దరకాస్తుదారులకు ఫీజులు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరడం జరుగుతుం దన్నారు. దీనికి తోడుగా వివిధ ప్రచార మాధ్యమాలు, హోర్డింగ్ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్



డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో ఏర్పాటు చేసిన పది హెల్ప్ డెస్క్ ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ఎల్ ఆర్ ఎస్ పై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ త్వరితంగా ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం రంజాన్ పండుగ ఏర్పాట్లపై మేయర్ సమీక్షిస్తూ గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా బల్దియా ఆధ్వర్యంలో మసీదులకు, ఖబ్రస్తాన్ లకు లైటింగ్ లు, ఈద్గాలో పరిశుభ్రం చేయడం, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు.వేసవి దృష్ట్యా కుక్కల బెడద నివారణ నిమిత్తం కార్పొరేటర్ల సహకారంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పలు ప్రాంతాల్లో కుక్కల కొరకు నీటి తొట్టీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇన్చార్జిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్, టాక్సేషన్ ఆఫీసర్ రామకృష్ణ, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, తదితర విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మొదటి దశలోనే దృష్టిలోపాన్ని గుర్తించాం

**విద్యార్థులకు దృష్టిలోప నివారణ కోసమే**

**కంటి అద్దాల పంపిణీ**


**మొదటి విడత 292 మంది విద్యార్థులకు**

**కంటి అద్దాలను అందజేశాం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: మొదటి దశలోనే దృష్టిలోపాన్ని గుర్తించమని విద్యార్థులకు దృష్టిలోప నివారణ కోసమే కంటి అద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని విద్యార్థుల్లో కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం, ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కంటి పరిరక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు , ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కంటి చూపు సమస్యలున్నట్లు గుర్తించిన విద్యార్థులకు తిరిగి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భూపాలపల్లిలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన 658 మంది విద్యార్థుల్లో 292 మందికి మొదటి విడతగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని, మిగిలిన విద్యార్థులకు త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.



కంటి పరీక్షల నిర్వహణ కోసం చిట్యాల, మహాదేవ్పూర్ మండలాలను యూనిట్గా తీసుకుని 4 ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ టీమ్ ల్లో ఇద్దరు వైద్యులు, ఇద్దరు ఫార్మసిస్టులు, ఒక ఏఎన్ఎం, ఆప్తమాలజిస్టులు పర్యవేక్షణలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని అన్నారు. విద్యార్థుల దృష్టి సమస్యలను తొందరగా గుర్తించడం ద్వారా, వారివిద్యా భ్యాసంపై దుష్ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్బిఎస్కె కో ఆర్డినేటర్ డా శ్రీనివాస్,పిఓ ప్రమోద్, ఆర్బిఎస్కె సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను అధికారులు త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

హనుమకొండ, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 76 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు





చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులతో పాటు పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.



# కొత్తపల్లి గోరి బ్యాంకు మేనేజర్ పై కలెక్టర్ ఆగ్రహం

**తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక**

**ప్రజావాణి ఫిర్యాదు పై స్పందించిన కలెక్టర్**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: కొత్తపల్లి గోరీ బ్యాంక్ మేనేజర్ పై సోమవారం కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు భరోసా వంటి నిధులు చెల్లింపు చేయకుండా ఎందుకు హోల్ పెట్టారు, హోల్ పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు? మీపై పిర్యాదు చేస్తానంటూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘోరి కొత్తపల్లి తెలంగాణ బ్యాంక్ మేనేజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిధులు చెల్లించకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఘోరి కొత్తపల్లి మండలం, బాలయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి చేసిన పిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మేనేజర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు ఎందుకు జమ చేస్తున్నారని, ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సర్దుబాటు చేసే అధికారం మీకు లేదని, ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు జమ చేయొద్దని తక్షణమే నిధులు చెల్లింపులు చేయాలని మేనేజర్ ను ఆదేశించారు. చెల్లింపుపై తనకు సమగ్ర సమాచారం ఇవ్వాలని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, మున్ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చైర్మన్ కు నివేదిక పంపుతామని ఆయన స్పష్టం చేశారు.

## డాక్టర్ విజయ చందర్ రెడ్డి త్వరగా కోలుకోవాలంటూ బీజేపి నాయకుల పూజలు

### తలనీలాలు సమర్పించిన జాన్ విక్రమ్



గీసుగొండ మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి ఇటీవల గుండె శాస్త్ర చికిత్స జరిగింది. ఈ సందర్భంగా గీసుగొండ మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ విజయ చందర్ రెడ్డి త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలో, వైద్య వృత్తిలో ప్రజలకు సేవలందించాలని స్వామివారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ నిమ్మగడ్డ జాన్ విక్రమ్ స్వామి వారికి తలనీలాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్,నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, నాయకులు ఏడాకుల రాజిరెడ్డి,ఆకుల వెంకన్న, మరిపూడి శ్రీనివాస్, మరిపూడి రోశయ్య,ఉట్ల రాసుధరెడ్డి,ఆరకట్ల ప్రవీణ్, కోట శివ కుమార్,కేలోత్ రమేష్,కాగితాల సాయి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఏ.బి.ఆర్ ఆర్థిక సాయం



గీసుగొండ మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): శాయంపేట హవేలీ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మృతి చెందిన తమ్మెడబోయిన రాజేందర్,అనారోగ్యంతో మరణించిన అల్లం రాజమౌళి కుటుంబాలకు ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.5వేలు చొప్పున పంపిన రూ.10వేలు బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,అల్లం మర్రెడ్డి అందచేశారు.కార్యక్రమంలో చాపర్తి కనకయ్య, కందికొండ రాజకుమార్, మాదసి రాంబాబు, గాడుదుల బొంద్యాలు, ఏంబాడీ పరమేష్, ఓదెల సురేష్, కాయితా అశోక్, భూసాని సాంబయ్య, చాపర్తి రాజు,రసమల్ల గణేష్, చాపర్తి అశోక్, చాపర్తి కుమార్, చంద్రమోహన్, హరీష్, మహేష్, అభిరామ్, యాకంబ్రం, సుమన్, అక్తర్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అమర్యాదగా మాట్లాడేది ముఖ్యమంత్రే

### కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి



గణపురం రూరల్ మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య:దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అమర్యాదగా మాట్లాడేది ముఖ్యమంత్రేనని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పీకర్ పై ఏక వచనంతో ఎక్కడ ఎప్పుడు మాట్లాడలేదని,ఈ సస్పెన్షన్ అక్రమం,అన్యాయమని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ సంప్రదాయాలు ఎక్కడ కూడా ఉల్లంగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు ఇదే నిదర్శనమని అదే విదంగా దళితులపట్ల గాని దళిత ప్రజా ప్రతినిధుల పట్ల గాని అనుచితంగా అమర్యాదగా మాట్లడింది కాంగ్రెస్ పార్టి అని అన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా బిఅర్ఎస్ పార్టి మిద ఏడవడం ఎందుకని ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని , ఇంకా ప్రతిపక్షాల్లోనే ఉన్నామనే భ్రమలో కాంగ్రెస్ పార్టి ఉందని వారు విమర్శించారు.అలాగె జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని భరత్ రెడ్డి డిమాండ్ చెశారు.

## ఆశ్రమ పాఠశాలలో స్వయంపాలనా దినోత్సవం




కన్నాయిగూడెం, మార్చి 17(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయ గూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు స్వయం పరిపాలన దినోత్సవంను సోమవారం రోజున జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు చాలా ఉత్సహంగా పాల్గొని వివిధ సబ్జెక్టు లను బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి భోధనలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంతో పాటు పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా వారి చిన్న నాటి మధుర స్మృతులను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గొలుసుల దయ సాగర్ సభాధ్యక్షులుగా వ్యవహరించినారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ జాతీయ కన్వీనర్ శ్ పొదెం కృష్ణ ప్రసాద్ , జిల్లా ఉపాధ్యాయ సంఘం నేత నల్లబోయిన కోటయ్య, మంకిడి రాజశేఖర్, అజ్మీర యుగేం దర్, మేకల క్రిష్ణ, కొమరం లక్ష్మయ్య, అజ్మీర రాజు, అనిల్, శ్రీమతి సుహాసిని, కల్పన తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సమావేశంలోనే పదవ తరగతి హాల్ టికెట్ తో పాటు ఎగ్జామ్ ప్యాడ్, కంపాస్, రెండు బ్లూ పెన్నులు, రెండు బ్లాక్ పెన్నులు, మెటల్ స్కేల్, పెన్సిల్, షార్పనర్ మరియు ఎరేజర్ లను మరియు వాటర్ బాటిల్లను ప్రతి విద్యార్థికి అందజేస్తూ పరీక్ష సమయం లో పాటించవలసిన జాగ్రత్తలను, కొన్ని మెళకువలను, సూచనలు చేయడం జరిగింది.





## ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట

వాజేడు మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని నూతనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట పండితులు వేణుగోపాల చార్యులు ఆధ్వర్యం లో ప్రత్యేకంగా తీసుకువచ్చిన ఆంధ్ర పండితుల చేత అంగరంగ వైభవంగా జరిగింది .వాజేడు గ్రామంలోని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దుర్గ మాత ఆశీస్సులను పొందారు. అంతేకాకుండా ఆ ప్రాంగ ణంలోని శివశక్తు పూనకాలతో తల్లి యొక్క నిదర్శనాన్ని చూపించడంతో ఈ ప్రతిష్టకు హాజరైన భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## విశ్వకర్మ సమస్యలపై మండలిలో ప్రస్తావించిన తీన్మార్ మల్లన్న

### కృతజ్ఞతలు తెలిపిన విశ్వకర్మలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్ : విశ్వకర్మల దుర్భర జీవితాలపై మండలిలో ఎమ్మె ల్సీ తీర్మార్ మల్లన్న కూలంకషంగా వివరించడం పట్ల విశ్వకర్మలు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో విశ్వక ర్మలు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని, అన్ని వృత్తులకు న్యా యం చేసే విశ్వకర్మలకు నేడు కార్పొరేట్ మాయాజాలంతో చేతిలో పని లేక పూట గడవని పరిస్థితి ఎదుర్కొం టున్నారని కుటుంబ పోషణ భారంగా మారిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వకర్మల అభ్యున్నతికి కృషి చేయాలని వారికోసం ప్రత్యేకంగా విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్లో కేటాయించాలని మండలి లో మల్లన్న ప్రస్తావించడం పట్ల జిల్లాలోని విశ్వకర్మలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ మాట్లాడుతూ మండలిలో విశ్వకర్మల జీవితాల పై ప్రస్తావించిన తీర్మార్ మల్లన్నకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# శివశంకర్ కుటుంబానికి అండగా ఉంటాం

### శివ శంకర్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

గణపురం రూరల్ మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గణపురం మండల కేంద్రానికి చెందిన శివశంకర్ ముదిరాజ్ కుటుంబానికి అండగా ఉంటామని మెపా రాష్ట్ర నాయకులు సోమవారం హామీ ఇచ్చారు. కొన్ని నెలలుగా హైదరాబాద్ లోని ఎంఎన్ జె ప్రభుత్వ హాస్పిటల్ లో క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ శివ శంకర్ మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ ఆధ్వర్యంలో శివశం





కర్ నివాసానికి చేరుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసా రమేష్ ముదిరాజ్,ట్రెజరర్ మధుసూదన్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్,మెపా ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జోడు ప్రదీప్ ముదిరాజ్, పెండ్యాలసతేంద్రం, రవీందర్, సాంబయ్య, శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ పేరిట బీజేపీ కొత్త నాటకం

**ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరిట మరణకాండ**

**కార్పొరేట్ వ్యవస్థలకు దేశ అటవీ సంపద దోచిపెట్టే ప్రయత్నం**

**ఆదివాసిలను అడవి నుంచి వెళ్లగొట్టే కుట్ర**

**ఆదివాసీల పి.వి.టి.జీ నిధులు తెలంగాణకు కేటాయించాలి**

**ఈ డబ్ల్యూ ఎస్ పేరిట కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం**

**ఆదివాసీ తోటి తెగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు - గుర్రం రఘు**



గీసుగొండ మార్చి17 మేజర్ న్యూస్ (సూర్య)ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరిట బిజెపి ప్రభుత్వం మరణకాండ సృష్టిస్తుందని ఆదివాసీ తోటి తెగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు ఆరోపించారు.సోమవారం ఆదివాసీ పి.వి.టి.జీ తోటి( బిర్దు - గోండు)ల ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ నిర్వాహక కమిటీ సమావేశం మండలంలోని జాన్ పాక గ్రామంలోని జిల్లా కార్యాలయంలో జరిగింది.సమావేశంలో ఆదివాసి తోటి తెగ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు మాట్లాడుతూ దేశాన్ని మనువాద పాలన వైపు నడిపించే దిశగా బీజేపీ పాలిత ప్రభుత్వం కంకణం కట్టుకుందని,ఓ వైపు ఆదివాసీ మహిళను దేశ రాష్ట్రపతి గా నియమించి ఆదివాసీ లను అడవినుండి వెళ్లగొట్టేలా కార్పొరేట్ వ్యవస్థలకు ఈ దేశ అటవీ సంపద, ఖనిజ సంపదను దోచిపెట్టే కుట్రలకు ఊతమిస్తూ ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరిట మరణకాండ సృష్టిస్తూ ఆదివాసీలైన ఈ దేశ మూలవాసులను అణిచివేస్తుందని మండిపడ్డారు. మతమే ఎజెండాగా సెక్యులర్ భావజాలాన్ని అంతమొందించే కుట్రతో ఏకంగా భారత దేశ రాజ్యాంగాన్ని చాప క్రింద నీరులా మార్చివేస్తూ ఐపిసి సెక్షన్ ల స్థానంలో ( భారతీయ న్యాయ శిక్షా స్మృతి)గా పేర్లు మారుస్తున్నారని ,వారి నిచ్చెనమెట్ల వ్యవస్థ భావజాల అనధికార మనుస్మృతి రాజ్యాంగాన్ని మళ్ళీ చట్టం స్థాయికి తెచ్చేలా శతవిధాల ప్రయత్నిస్తూ శూద్ర రాజుల తలలు తెగనరికిన వలస ఆర్య రాజుల విగ్రహాలు పెడుతూ చారిత్రక రాజులుగా కీర్తించేవిధంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల తోనే దండలు వేయించే స్థాయికి వెళుతుందన్నారు. దేశాన్ని పాలించే అధికార స్థాయిలో ఉండి దేశ సమగ్రతను కాపాడాల్సిన ఈ ప్రభుత్వం దేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా కించపరుస్తూ సింధూ నాగరికత వారసత్వమైన ఇండస్ వల్లే వల్ల వచ్చిన ఇండియా పేరు మార్చి మత గ్రంథాల కల్పిత పాత్రల పేరిట ఏర్పడిన భారత్ అనే నామకరణం బలవంతంగా రుద్దడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందన్నారు.2011 సెన్సెక్స్ప్రకారంగా గత కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన గైడ్లెన్స్ తో జనాభా నియంత్రణ అన్ని రాష్ట్రాలు చేపట్టాలని పిలుపునివ్వడం జరిగిందని,ఈ సూచనను దక్షిణ భారతదేశంలోనీ అన్ని రాష్ట్రాలు అమలుచేయడం జరిగింది కానీ ఉత్తర భారత దేశంలోనీ రాష్ట్రాలు,ఈశాన్య రాష్ట్రాలు నిరక్షరాస్యత వల్ల కుటుంబ నియంత్రణ పాటించ లేదని,దాని వల్ల రాబోయే 2028 డిలిమిటేషన్ లో ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికనఎంపీల సీట్లు పెరగడం,దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపి సీట్లు తగ్గడం జరుగుతుందని,అక్షరాస్యత కల్గిన దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ కి స్థానం లేనందున వారి ప్రాబల్యం కోసం బీజేపీ ప్రభుత్వ డబుల్ ఇంజన్ సర్కార్ కొత్త నాటకాన్ని ప్రదర్శిస్తుందన్నారు.అందువల్ల దక్షిణాది రాష్ట్రాల్లోనీ ప్రభుత్వాలుప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న అన్ని రాజకీయ పార్టీల మేధావి వర్గం, విద్యార్థి,ఉద్యోగ యువత, మహిళాలోకం ముక్త కంఠంతో వ్యతిరేకించాలని అన్నారు.త్రిభాషా సూత్రంతో దేశ దక్షిణాదిభాషా ప్రయుక్త రాష్ట్రాల మీద దాడి చేస్తుందని,వారి పాలన లేని రాష్ట్రాల మధ్య వర్గీకరణ పేరుతో,డిఎన్టి లను ఎస్టి హోదా కల్పించాలి,అని కులాల మధ్య చిచ్చు పెడుతూ నిత్యం అస్థిర పరిచే కార్యక్రమాలతో కుల మత విద్వేష రాజకీయాలు చేస్తూ మత ఎజెండాతో పాలనలోకి రావాలని కుట్రలు చేస్తుందని ఆరోపించారు.ఈడబ్ల్యూఎస్ పేరిట బీసీల రిజర్వేషన్ దోచి ఇప్పుడు ఎస్టీల మధ్య చిచ్చు పెట్టేలా వాల్మీకి,బోయలను ఎస్టీ లలో కలపాలి అంటూ కొత్త వివాదాన్ని వారి బీజేపీ ఎంపీ లతో సృష్టిస్తుందని ఆరోపించారు.దేశ ప్రధాన మంత్రిగా దేశ సౌభాగ్యాన్ని కాంక్షించే నరేంద్ర మోడీ నుండి రాష్ట్రాలకు ఇచ్చే కేంద్ర నిధులు , ఆదివాసీల పివిటిజీ నిధులు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ రాష్ట్రఎంపీలను పత్రికా ముఖంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ మంత్రి గిరిజన ఎమ్మెల్యేలు ఎక్కడా చర్యలపై ఖండన చేయకుండా ఉండడం బీజేపీ కాంగ్రెస్ పార్టీల లోపాయకారి ఒప్పందాలుగానే ఈ బహుజన సమాజం భావించాల్సి వస్తుందని తెలిపారు.

ఇలాంటి విద్వేష రాజకీయాలకు తావివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం6 గ్యారెంటీలను అమలు పరచి చిత్త శుద్ది నిరూపించుకోవాలని ,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సమాజాలు నిత్యం అప్రమత్తతతో ఉండేలా మేధావులు,ప్రజాస్వామిక వాదులకు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులు కాపాడేలా చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమానికి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్,ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు సోమ సాంబయ్య టీచర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మధు,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షెడ్మాకి వీరయ్య,ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి పరపతి సంఘం కోశాధికారి సోమ నాగరాజు,ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి సాయం శరత్ బాబు,జిల్లా కమిటీ సభ్యులు సోయం సమ్మయ్య, సోయం రవి,సోయం తిరుపతి,శ్రీనివాస్,నవీన్ ,రమేశ్,ప్రశాంత్ రాజయ్య, వెంకటయ్య,శ్రీధర్,సదానందం,జగన్ ఇతర కులస్తులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

## మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం



కమలాపూర్ మార్చ్ 17 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అందించట్లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు కత్తి రమేష్ ఆరోపించారు. సోమవారం కమలాపూర్ మండల విద్యాధికారి శ్రీధర్ కి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కత్తి రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడా కూడా పూర్తిస్థాయిలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించట్లేదన్నారు. వారంలో ఏ రోజు ఏ వెరైటీ తో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థుల కు అందిస్తున్నారో ఆ మెనూ నీ డిస్ ప్లే బోర్డులో పెట్టి దాని ప్రకారం విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. అలాగే వారానికి మూడు రోజులు గుడ్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాల స్థాయిలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి నాణ్యత కొరకు పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి వారి పేర్లను డిస్ ప్లే బోర్డులపై పెట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించేలా తగిన చర్యలు తీసుకొని, ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం మధ్యాహ్నం భోజన పథకం సరిగ్గా అమలవుతుందో లేదో పర్యవేక్షించాలని కమలాపూర్ మండల విద్యాధికారి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు. రానున్న రోజుల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం ప్రభుత్వం తో పోరాడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమలాపూర్ టౌన్ అధ్యక్షులు ఎడ్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు బొచ్చు కరుణాకర్, ఎగ్గడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# భద్రాద్రి రాముడి సన్నిధికి

# ధర్మారావుపేట గోటి కోటి తలంబ్రాలు

## ఆలయానికి అప్పగించిన ఉమామహేశ్వర సేవా సమితి సభ్యులు



గణపురం రూరల్ మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య: 41 రోజులపాటు ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో ఒలిచిన గోటి కోటి తలంబ్రాలను సోమవారం భద్రాచల రాముడి సన్నిధిలో అధికారులకు అప్పగించారు. భద్రాచలం పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొని స్వామి వారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి గోటి తలంబ్రాలను ఆలయ అధికారి ఏఈఓ కు అందజేశారు. గోటి తలంబ్రాలతో పాటు శ్రీరామనవమికి మహా అన్నదాన ప్రసాదం కొసం రెండు క్వింటాళ్ల బియ్యం విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమం దాదాపు 100 మంది సేవకులుగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని శ్రీ ఉమా మహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల దామోదర్ దేనికి రాజేందర్ కనికల శివకృష్ణ కురిమిళ్ళ తిరుపతి పనికెళ వసంత పోలు రాజమ్మ తదితర సేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత

జఫర్ గడ్, మార్చి17 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఇటీవల గాదే యాదగిరి మరణించగా వారి కుటుంబాన్ని సోమవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి రామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పందిబోయిన యాకయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మాచెర్ల మహేందర్,మాజీ వార్డ్ సభ్యులు గౌడ సంఘ సర్పంచ్ గుండెబోయిన సతీష్, మాజీ వార్డ్ సభ్యులు నక్క అజయ్, గాదే సంపత్, ముదిరాజ్ సంఘం నాయకులు అన్నెపు కుమారస్వామి యూత్ సభ్యులు గాదే లక్ష్మణ్, పాక చిరంజీవి, గుండెబోయిన నాగేష్, అన్నెపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు, ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా అన్నం బ్రహ్మారెడ్డి కి బాధిత కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేసారు.

## పోక్సో కేసులో భార్య ,భర్తలకు జైలు శిక్ష జరిమానా

గణపురం రూరల్ మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య: ఫోక్సో కేసులో భార్య భర్తలకు ఒక సంవత్సరం జైలు శిక్ష జరిమానాను భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి సోమవారం విధించారు. వివరాల్లోకి వెళితేమండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన మోతె రవిందర్ అను వ్యక్తి 2020 లో వెంట వడుతూ వేదిస్తుండగా సదరు మైనర్ బాలిక ఈ విషయం తన తల్లిదండ్రులకు చెప్పగా పెద్ద మనుష్యుల వద్దకు పిలిచినా నిందితుడు రాకుండా తన బార్య మోతె సునీత మైనర్ బాలికను ఆమె తల్లిదండ్రులను భూతులు తిట్టి కొట్టగా మైనర్ బాలిక తండ్రి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆ సమయంలో ఎస్ హెచ్ ఓ గా ఉన్న హెడ్ కానిస్టేబుల్ ప్రబాకర్ పోక్సోకేసు నమోదు చేశారు అప్పటి ఎస్సై సత్యనారాయణ రాజు నిందితులపై సరైన సాక్షాదారాలలో కోర్టులో చార్జీట్ ఫైల్ చేశారు ఈ కేసులో ఫోక్సో కోర్టు స్పెషల్ . పిపి విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించారు. ప్రస్తుత సిఐ డి మల్లేష్, ఎస్ఐ రేఖ అశోక్ లఆధ్వర్యంలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న కోర్టు కానిస్టేబుల్ స్వేత లు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా నిందితులు ఇద్దరిపై నేరం రుజువయింది భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు ఇద్దరికి ఒక సంవత్సరం జైలు శిక్షను మోతె రవిందర్ కు రూ.4500 మోతె సునీతకు రూ 1500 జరిమానా విధించారు.

## ఏనుగల్లు ఏఈగా శివకుమార్ నియామకం



పర్వతగిరి ( మార్చ్ 17 )సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు విద్యుత్తు ఏఈగా ఎం శివకుమార్ సోమవారం జాయినింగ్ అయినట్లు ఏడీ తిరుపతి తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన రమేశ్‌బాబు హెల్త్ బాగా లేకపోవడంతో మెడికల్ లీవ్‌లో వెళ్లిపోగా అతని స్థానంలో శివకుమార్ వచ్చినట్లు చెప్పారు. గతంలో శివకుమార్ వరంగల్, పంథిని, ఆత్మకూర్‌లో సబ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ప్రమోషన్ పై ఏఈగా ఇక్కడికి రాగా, తోటి ఉద్యోగులు శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలి




### ఎనిమిదవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

### ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ

టేకుమట్ల మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా చేసిన పోరాట ఫలితంగా ఆగస్టు ఒకటో తేదీన దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు సోమవారం 8వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి ఆమోదించే వరకు ఉద్యోగ నియమాలకు సంబంధించిన నోటిఫికేషన్లు, ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదలను నిలిపివేయాలని, కొందరు మాలల ఒత్తిడికి లోనై మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని వారి హెచ్చరించారు.

జనాభా దామాషా ప్రకారం ఎస్సీ మాదిగ, మాదిగ ఉప కులాలకు 11 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనిపక్షంలో మాదిగ, మాదిగ ఉపకులాల, మాదిగ విద్యార్థి సమాఖ్య, మాదిగ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, బచ్చల రాజు మాదిగ, ఏకు రాములు మాదిగ, కొలుగూరి సదానందం మాదిగ, సోమనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మారేపల్లి చిన్న కొమురయ్య మాదిగ, రేణు కుంట్ల బాబురావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 60ఫీట్ల రహదారికి శివనాగేంద్ర నగర్ గా నామకరణ

### ఏకగ్రీవంగా తీర్మానించిన తాత్కాలిక కమిటి

### ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు ముష్కమళ్ళ సుధాకర్



వరంగల్ , మార్చి17 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని 33వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 60ఫీట్ల రహదారికి తాత్కాలిక కమిటి ఆధ్వర్యంలో శివనాగేంద్ర నగర్ గా ఏకగ్రీవంగా తీర్మానించారు.ఆకుతోట ల్యాండ్ సర్వే కన్సల్టెన్సీ అధినేత ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ నాయకులు ముష్కమళ్ళ సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కమిటీ సభ్యులు స్థానిక సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఫిబ్రవరి 9న మొదటి మీటింగ్ నిర్వహించి వెంటనే కాలనీ ఏర్పాటు చేయడం అభినంద నీయమని నాగమయ్య టెంపుల్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం మంత్రి శ్రీమతి కొండా సురేఖ మురలీధర్ రావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని అన్నారు.




కాళీ స్థలాల్లో రాత్రుళ్ళు మద్యం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు, ఇసుక లారీల నిండి ఉసిక రోడ్డు మీద వదిలేయకుండ సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. కాళీ స్థలాలు క్లీన్ చేసేలా చర్యలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి కిరాయికి ఉండేవాళ్ళకు స్వంత ఇంటివాళ్లు అడ్రస్ ప్రూఫ్ తీసుకునేలా రాత్రివేలల్లో పెట్రోలింగ్ జరిగేలా చూస్తానని అన్నారు. రోడ్డు చివర లక్ష్మి నగర్ లే అవుట్ లో ఉన్న పార్క్ స్థలంలో అభివృద్ధిలోకి తీసుకురా వడానికి కమిటీ తీసుకున్న నిర్ణయాలను అమలు అయ్యేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాలు కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దూడల మల్లికార్జున స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన



పర్వతగిరి ( మార్చ్ 17) సూర్యా న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోపనపెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ధ్వజస్తంభం, మల్లికార్జునస్వామి, మేడలమ్మ, గొల్లకేతమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట, శివలింగం, వినాయకుడు, నవగ్రహాలు, ఎల్లమ్మ, జోడనాగులు, సుబ్రమణ్యస్వామి, మహానంది తదితర విగ్రహాలను వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ప్రతిష్టించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కాగా వర్కాల స్వామి సుమారు రూ.4లక్షల తో ద్వజస్తంభం డొనేట్ చేయగా, వివిధ విగ్రహాలను స్థానికులు డొనేట్ చేశారు. చింతనెక్కొండకు చెందిన మార్కేండేయ పరపతి సంక్షేమ సంఘం సభ్యులు శివపార్వతులకు పావుకిలో వెండితో తయారు చేసిన పాదుకలను అందించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ద్వజస్తంభం ఎత్తే సమయంతో శివనామస్మరణంతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. గ్రామంలో ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తుండడంతో స్థానికులు, బంధువులు భక్తులతో సందడిగా మారింది. రాత్రి కుంబాభిషేకం నిర్వహించారు. కాగా మంగళవారం ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి ఛైర్మన్ రాధికరాజు, నిర్వాహకులు మాజీ సర్పంచి మహేష్, మాజీ ఉపసర్పంచి



అశోక్, రవి, నాగార్జున, మహబూబ్పాషా, బాలరాజు, సతీష్, సంపత్, అయిలయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు



## మాజీ ఎంపీటీసీ సోమేశ్వరరావు కు నివాళులుర్పించిన రవీందర్ రావు

ఐనవోలు (సూర్య న్యూస్ మార్చ్ 17): ఐనవోలు మండలం పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు -మాజీ ఎంపీపీ మధుమతిమాజీ సర్పంచ్, చందర్ రావు, కుమార స్వామి,వీరి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం

వరంగల్ టౌన్, మార్చి17 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య అధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కీర్తి నగర్ కాలనీలో కుష్టు వ్యాధి పై అవగాహన మరియు నిర్ధారణ చేయు కార్యక్రమం ప్రారంభించినారు.ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో 665 టీములు పనిచేస్తున్నాయని ఒక్కొక్క టీము 25 ఇండ్ల చొప్పున ప్రజలకు కుష్టి వ్యాధి పైన అవగాహన మరియు నిర్ధారణ పరీక్షలు సోమవారం నుండి ఈ నెల 30 మార్చి వరకు నిర్వహిస్తారని తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కి సహకరించి శరీరంపై ఎలాంటి అనుమానిత మచ్చలు ఉన్న పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకొని వ్యాధులకు గురి కాకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి,స్థానిక వైద్యాధికారి అఖిల్,డిపి ఎంఒ అనుపమ, సీఈఓ వైకుంఠం, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి రూ. 50,000 విరాళం



రాయపర్తి,మార్చి 17(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సహకరించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారిని ఎస్సీ కులస్తులు కోరగా తక్షణమే స్పందించిన ఆయన సోమవారం ఎల్లమ్మ గుడి కమిటీ సభ్యులకు తన ఫౌండేషన్ తరపునా 50,000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామస్తులు అందరిపై ఉండాలని కోరుకుంటూ ఆ తల్లి యొక్క గుడి నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య,గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి,చిర్ర బిక్షపతి, చిర్ర ఎల్లయ్య, చిర్ర సోమన్న, చిర్ర యాకయ్య, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి అంగడి వేలం

రాయపర్తి మార్చి 17(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారాంతపు సంత అంగడి వేలం పాటను ఈ నెల 19 న మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి అంగడి వేలం కం టెండర్ ను గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్,మండల పంచాయితీ అధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు.ఆసక్తి ఉన్న వారు సకాలంలో పాల్గొనాలని అన్నారు.

## ఎస్ సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ కేసముద్రం మండల అధ్యక్షునిగా చెడుపల్లి ఎలేందర్



కేసముద్రం,మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య):ఎస్ సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ కేసముద్రం మండల అధ్యక్షునిగా కేసముద్రం స్టేషన్ కు చెందిన చెడుపల్లి ఎలేందర్ నియమితులయ్యారు.ఈ మేరకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు పందుల సారయ్య నియామక పత్రాన్ని సోమవారం చెడుపల్లి ఎలేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా చెడుపల్లి ఏలేందర్ మాట్లాడుతూ.. తన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తానని,తన నియామకానికి సహకరించిన ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య, వైస్ చైర్మన్ నత్తి కొర్నెల్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పందుల సారయ్య, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కేసముద్రం టౌన్ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారి దయాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ యు బి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు



కేసముద్రం, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేయడంతో వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఒక ప్రకటన విడుదల చేస్తూ మండల కేంద్రంలో అనేక సంవత్సరాల క్రితం నిర్వహించిన రైల్వే అండర్ బ్రిడ్జి గుండా నిరంతరం నీరు ప్రవహించడం వల్ల దుర్గంధం వెదజల్లి ప్రజలు ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అయినప్పటికీ ఇదే మార్గంలో ప్రయాణం చేసే వారిని అన్నారు. రైల్వే స్టేషన్ కు అవతలి వైపు, ఇవతల వైపు అనుసంధా నంగా సుమారు 10 గ్రామాలు ఉన్నాయని,ఆర్ యు బి నుండి ప్రజలు నిత్యం అటు వైపు నుంచి ఇటు, ఇటు వైపు నుంచి అటు ప్రయాణం చేస్తారని, మూడవ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో రైల్వే ఉన్నతాధికారులు ఆర్ యు బి మూసి వేయడంతో ప్రజలు,వాహనదారులు సుమారు 5 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలని మంద భాస్కర్ కోరారు.

# విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలి...



### ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య..
### టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు...

కేసముద్రం,మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు చక్కగా రాసి అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం10వ, తరగతి చదివిన విద్యార్థులకు పాఠశాలలో 9వ,తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ..10వ, తరగతి విద్యార్థులు నిర్భయంగా వార్షిక పరీక్షలు రాసి అగ్రశ్రేణి ఫలితాలు సాధించి, లక్ష్యాన్ని సాధించడం తోపాటు తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా నూతన వస్త్రాలు ధరించి పాఠశాలకు హాజరు కాగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు చూపరులను విశేషంగా అలరించాయి.నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామ నివాసి పల్లపోతుల లక్ష్మీ నరసయ్య టెన్త్ క్లాస్ విద్యార్థులతో పాటు విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు, టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్కేల్స్, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం దేశబోయిన వెంకన్న, ఎస్. నరేష్ కుమార్, జి. శ్రీనివాస్,జి.గోపికృష్ణ,ఎం. జావేదుల్ల బేగ్,టి.భార్గవి, ఎండి ఫహీమ్,జె. వీరస్వామి,లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది





### -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్టకార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు

మహబూబాబాద్ మార్చి 17,మేజర్ న్యూస్ (సూర్య)చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. సోమవారం శనిగపురం జిల్లాపరిషత్ హైస్కూల్లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికవసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. శనిగపురం పాఠశాలలో పోయినేడు పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా విద్యార్థులకు జూమ్ క్లాసుల ద్వారా ఉదయం 4 గంటలకే నిద్రలేపి స్టడీ క్లాసులు నిర్వహించడం విద్యార్థులపట్ల ఉపాధ్యాయుల చిత్తశుద్ధిని తెలుయజేస్తోందని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు సమయ పాలన,ఆర్థిక క్రమశిక్షణ లాంటి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా తల్లిదండ్రుల కలలను, చదువు చెప్పిన గురువుల గౌరవాన్ని, మన ఆశయాలను నిజం చేసుకోవచ్చని హితవు పలికారు. పెద్దలపట్ల, సమాజం పట్ల, దేశంపట్ల ఎప్పుడూ ప్రేమను కనబరుస్తూ ముందుకెళ్లాలని అన్నారు. మనం చదివినా, ఆడినా, పాడినా ఏపనిచేసినా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్లాలని ఉద్బోధించారు.నీడకు భౌతిక రూపం లేకపోయినా అది మనల్ని వెన్నంటే ఉంటుందని అలాగే ఉన్నత చదువుకు భౌతిక రూపం లేకపోయినా మన జీవితాన్ని నిర్దేశిస్తుందని అన్నాడు. ఆడుతూపాడుతూ పదోతరగతి పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు ఇకనుండి తమభవిష్యత్తును తామే డిజైన్ చేసుకోవాల న్నారు. ఏదేమైనా శనిగపురం ప్రభుత్వ పాఠశాల చదువు, సంస్కారం, ఉత్తమ ఫలితాల్లో మానుకోట జిల్లాకే తలమాని కంగా ఉంటుందన్నారు. విద్యార్థులపట్ల అమిత శ్రద్ధాసక్తులు కనబరుస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. అనంతరం నూరురుశాతం హాజరుపట్టిక సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక అందజేశారు. ఈసందర్భంగా 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు ఐదువేల రూపాయల పారితోషకం ప్రకటించారు.ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది జి. వెంకన్న, చాగంటి ప్రభాకర్, బి. వెంకన్న, చైతన్య, పర్వతాలు,మంజులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరుసగా మట్టి టిప్పర్ల రవాణా..!
## టిప్పర్ల నుంచి రోడ్డుపై పడుతున్న మట్టి
## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు






భీమదేవరపల్లి, మార్చి 17(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో వరుసగా మట్టి టిప్పర్ల రవాణాతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. అధిక లోడుతో ఉన్న టిప్పర్లు నిరంతరాయంగా తిరుగుతుండడంతో వాహనదారులు , ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముస్తఫాపూర్ నుంచి రాత్రి, పగలు తేడా లేకుండా టిప్పర్లలో మట్టిని యధేచ్ఛగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో రోడ్లపై మట్టిపడి వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. అధిక లోడ్ చేసి ఓపెన్ గా తరలిస్తుండగా మట్టి రోడ్లపై పడుతుంది. మండలంలోని ముల్కనూర్ ప్రధాన రహదారిపై సోమవారం టిప్పర్ నుంచి మట్టి పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ పారిశుధ్య కార్మికులతో మట్టిని తొలగించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక లోడ్ తో, అతివేగంగా వెళ్లే టిప్పర్లను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్




ఇనుగుర్తి, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెటందిన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు చీదురు రాము తండ్రి చీదురు సోమయ్య (65) ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదివారం మృతుడి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం దశ దిన కర్మకు 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్, స్థానిక మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అద్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ఎంపీటీసీ పింగిళి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గుజ్జునూరి వెంకన్న, పప్పుల వెంకన్న, గాడ్దుల రాజాలు, బోల్ల కొమురయ్య, గుండెబోయిన కుమార్, దార్ల భాస్కర్, కొమ్మనబోయిన మహేందర్, గాడ్దుల లింగన్న, బేతమల్ల మనోజ్, చీదురు హరీష్, నాగెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# 19న కెవిపిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం



## జిల్లా కార్యదర్శిదుడ్డేల రామ్మూర్తి

కేసముద్రం,మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 19న పెరమాండ్ల జగన్నాథ భవన్ లో నిర్వహిస్తున్నట్లు, సమావేశాన్ని విజయ వంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తెలిపారు. సోమవారం కేసముద్రం మండల కమిటీ సమావేశం లో రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో కూడ కుల వివక్ష అంటరాని తనం గ్రామాలలో ప్రత్యక్షంగా, పట్టణాలలో పరోక్షంగా కొనసాగుతుందని ఈ వివక్షపై ప్రతిఘటన పోరాటాలకు నేటి తరం సిద్ధం కావాలని రామ్మూర్తి పిలుపునిచ్చారు.ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా ప్రకటించుకుని కుల వివక్ష పై జరుగుతున్న ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. నేటికీ అనేక గ్రామాలలో దళితులకు గుడి ప్రవేశం లేదని ప్రభుత్వ పాఠశాలలో దళితులు మధ్యాహ్న భోజన వండితే తినకపోవడం పట్టణ ప్రాంతాలలో దళితులకు ఇండ్లు అద్దెకు ఇవ్వడం లేదని అన్నారు.నేటికీ కుల వివక్షత అంటరానితనం అనేక రూపాలలో కొనసాగుతుందని వీటిని పారద్రోలడానికి ఉన్న చట్టాలు జీవోలు, రాజ్యాంగ బద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు.ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కెవిపిఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతర జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న,తులసి, మొగ్గ వెంకన్న, బాద వెంకన్న, మేకల మురళి, బిక్షపతి, గుండెల శారద, బొంతర బోయిన సరిత, పొన్నాల జ్యోతి, గంద్రకోటి స్వప్న, కాగిత ఉమ, గొడుగు మునిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే





హసన్పర్తి, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య).ఎర్రగట్టుగుట్ట శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, వేదాంతం పార్థసారదాచార్యులు, ఈవో వెంకట్రావులు ఎమ్మెల్యే నాగరాజుని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కేయు ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తులు నిర్వహించారు. విశ్వక్సేన ఆధ్వర్యంలో ప్రతిరోజు నిత్యాన్నదానంలో నిర్వహిస్తున్నారు. హసన్పర్తి పి.హెచ్.సి ఆధ్వర్యంలో వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి వెంకటస్వామి, డైరెక్టర్లు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేకర్ రావు, మాజీ కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, వీసం సురేందర్ రెడ్డి, మార్క రాజు, చిర్ర రాము, సంతోష్, గడ్డం అరుణ్, వరుణ్, సుమంత్ తో పాటు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం మా నేస్తం అంటున్న కారు కమలం నేతలు



**- భీంపల్లి గ్రామం నుండి భారీగా చేరికలు**
**- మాజీ సర్పంచ్ కుమారస్వామికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్**
**- ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ**

కమలాపూర్ మార్చ్ 17 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు పార్టీలకు ఎదురు దెబ్బ తగిలింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఒక్కొక్కరిగా హస్తం గూటికి చేరుతున్నారు. భీంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు గణేష్, రవీందర్, రమేష్ యూత్ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరారు. ఈ మేరకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కొత్త అని కాకుండా ప్రతి ఒక్కరు పార్టీ కోసం కృషి చేయాలని పార్టీ సీనియర్ నేతలు పార్టీలోకి వస్తున్న వారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలాపూర్ మండలంలో అత్యధిక స్థానాల్లో మూడు రంగుల జెండా ఎగరాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. మరో 10 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని హుజురాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్, సోషల్ మీడియా ఇన్చార్జి వాసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





పరకాల రూరల్ మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలోజడ్.పి. హెచ్.ఎస్ మరియు ఎంపీపీ ఎస్ పాఠశాలలలో సంయుక్తంగా మండల విద్యాశాఖ అధికారి రమాదేవి అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయులుగా, విద్యాధికారిగా, ఆఫీస్ సబార్డినేట్ గా వ్యవహరించిన విద్యార్థులందరూ చక్కటి ప్రతిభ కనబరిచారని, భవిష్యత్తులో మీరు ఉపాధ్యాయులు మరియు వివిధ రంగాలలో మంచి నిష్ణాతులుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, దానికోసం ప్రస్తుతం క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై జ్ఞానం పొంది మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ సింగ్ ఠాకూర్. మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం నవీన్ కుమార్, కే కళ్యాణి, ఎస్ బాబు, ఏ రాజారాం, ఏ . అనిత ఏ అనూప, టి శ్యాంప్రసాద్, మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జె రవి, ఏరాణా ఇంకా ఎంపీ యుపిఎస్ పోచారం పాఠశాల నుండి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# డాన్స్ కాంపిటీషన్లో హన్వికకు నంది అవార్డు ప్రధానం




శాయంపేట, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య : కల్తి నరసయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ( కే ఎన్ డి) సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులో త్యాగరాయ గానసభ చిక్కడపల్లి వేదికగా ఆదివారం నిర్వహించిన విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చర్ అకాడమీ జాతీయస్థాయి ఉగాది పురస్కారాలు 2025 సంవత్సరానికి గాను ఏర్పాటుచేసిన కాంపిటీషన్ లో శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామానికి చెందిన బొమ్మ కంటి పవన్ కుమార్ మాదురిల కూతురు హన్విక ( ప్రిన్సి ) కి డాన్స్ కాంపిటీషన్లో డాన్స్ మాస్టర్ కళ్యాణ్, ఖుషి మాస్టర్ల ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ వి ఆర్ వెంకటేష్ చేతుల మీదుగా నంది అవార్డును అందుకున్నారు. ఈ యొక్క కాంపిటీషన్ కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పంజాబ్, ఝార6ండ్, చతిస్గడ్, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర నుండి 150 మందికి పైగా హాజరు కాగా హన్వికకు డాన్స్ కాంపిటీషన్లో నంది అవార్డు రావడం గట్ల కానిపర్తి గ్రామానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తో పాటు గాయకులు డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలపై శిక్షణ కార్యక్రమం






హసన్పర్తి, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య).అన్ని రకాల ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించే విధంగా ఆపద మిత్రులకు పరిపూర్ణమైన శిక్షణ అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. సోమవారం హసన్పర్తి లోని టిటిడిసి శిక్షణ కేంద్రంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఆపదమిత్ర పథకం ద్వారా ఎంపికైన 120 మంది వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ విపత్తులకు సంబంధించి అవగాహన, విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలో శిక్షణ కార్యక్రమంలో నేర్చుకోవాలన్నారు.ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ తప్పిదాల కారణంగా జరిగే ప్రమాదాలను ఎదుర్కొనే విధానంపైనా శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా అగ్నిమాపక నియంత్రణ అధికారి సతీష్, జిల్లా ప్రణాళిక అధికారి గోవింద రాజన్, కలెక్టరేట్ అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 20న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## తాపీ సంఘం మండల అధ్యక్షుడు చెల్పూరి శ్రీశైలం

గూడూరు మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): మార్చి 20న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తాపీ సంఘం మండల అధ్యక్షుడు చె ల్పూరి శ్రీశైలం అన్నారు తెలంగాణ బిల్డింగ్ మరియు అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు సోమవారం రోజున మండల తాపీ వర్కర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తాపీ వర్కర్స్ మండల అధ్యక్షుడు చెల్పూరి శ్రీశైలం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరువై పట్టణాలకు వలస పోతున్నారని దీనికి ముఖ్య కారణం ఇసుక రేట్లు పెరగడమే అని గతంలో ఇసుక టన్ను కు 1000 రూపాయలకు లభించేదని నేడు టన్ను ఇసుక 1700 రూపాయలకు అమ్ముతున్నారని దీంతో పనులు నిలిచిపోయాయని ఈ పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే భవన నిర్మాణ కార్మికులు తిండి లేక ఆత్మహత్యలకు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా అర్హులందరికీ ప్రభుత్వం ఉచితంగా ఇసుక పంపిణీ చేయాలని గురువారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర భవన నిర్మాణ కార్మికుల సంఘం అనుబంధ కార్యాలయం




నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీలో కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎండి అంకుష్, సట్ల వెంకన్న,లక్ష్మీనారాయణ, ఎర్ర యాకుబ్,నాంపల్లి వెంకన్న, దయ్యాల ఉపేందర్,జానీ,రత్నం,కంకటి బాబు, రమేష్, పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి.. మహిళపై కేసు నమోదు



దేవరుప్పుల మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని బంజర తండాలో గుడుంబా తయారు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రాత్రి స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ తన సిబ్బందితో గుడుంబా స్థావరానికి చేరుకొని బానోతు శ్వేత అనే మహిళ తన ఇంటి ఆవరణలో 20 కేజీల పటిక 50 కేజీల బెల్లం 200 మీటర్ల పానకం 2 లీటర్ల గుడుంబా ఉండగా వాటిని సీజ్ చేసి పానకాన్ని ధ్వంసం చేశారు. బానోత్ స్వేత అనే మహిళపై కేసు నమోదు చేయడం జరిగిందని, గుడుంబా తయారు చేసిన విక్రయించిన సంబంధిత నిందితులపై కఠిన చర్యలతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వెంట పోలీస్ కానిస్టేబుల్ యాకేష్ ఉన్నారు.

# మల్లారం లో ఉచిత పశువైద్య శిబిరం



భీమదేవరపల్లి, మార్చి 17(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో రీజినల్ అనిమల్ హస్బండ్రీ ట్రైనింగ్ సెంటర్ ( ఆర్ ఏ హెచ్ టి సి) మామునూర్ వారి ఆధ్వర్యంలో నూతన పశు వైద్యాధికారులకు ట్రైనింగ్ లో భాగంగా సోమవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రాంతీయ పశు వైద్య శిక్షణ కేంద్రం నుంచి డా. బాలాజీ, డా. వెంకట్ రాజు, డా. తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, 45 పశు వులకు గర్భకోశ చికిత్సలు, 21 దూడలకు నట్టల మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ ఏడి డా. సీపీ రెడ్డి, మండల పశువైద్యాధికారిని డా. మాలతి, డా. మాళవిక, సిబ్బంది రవి, సుధీర్, గోపాలమిత్రలు రాజయ్య, సురేందర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

## డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మార్వో కు ఆశాల వినతి పత్రం



భీమదేవరపల్లి, మార్చి 17(మేజర్ న్యూస్ సూర్య):తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆశా కార్యకర్తలు సోమవారం భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18 వేలు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తులు చేసిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి షడ్రక్ మద్దతు తెలిపారు. ఇందులో ఆశా కార్యకర్తలు పద్మ, సునీత, కల్పన, భాగ్య, స్వరూప, రాజమణి, లక్ష్మి పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

**- ఎవరి భూమి కబ్జా చేయవలసిన అవసరం లేదు**

**- గుండెపుడి మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి**



మరిపెడ,మార్చి 17,మేజర్ న్యూస్(సూర్య):వచ్చే స్థానిక సంస్థల్లో లబ్ధి పొందేందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,తాను ఎవరి భూమిని కబ్జా చేయలేదని గుండెపుడి మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి వివరణ ఇచ్చారు.తనపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఆయన మీడియా ముఖంగా స్పష్టత ఇచ్చారు.సోషల్ మీడియాలో భూమిని చూపిస్తూ కబ్జా చేస్తున్నట్లు ఆరోపించిన సర్వే నెం 2లో ఉన్న సుమారు 2.26ఎకరాల భూమి తమ కుటుంబ సభ్యుల పేరుతో అనువంశిక పట్టా ఉందన్నారు.సదరు భూమిలో 23 గుంటలు 2004లో వీరన్నకు విక్రయించానని,గతేడాది సదరు భూమిని ఆ రైతుకు చేసి,మిగిలిన భూమిని చదును చేస్తుండగా తనపై గిట్టని వారు కబ్జాగా చూపిస్తూ ఆరోపణలు చేస్తున్నారన్నారు.ఈ మేరకు రెవెన్యూ,పోలీసు శాఖ వారికి ఫిర్యాదు చేశామని స్పష్టం చేశారు.అధికారులే భూకబ్జా జరిగిందో లేదో అన్నది స్పష్టం చేస్తారన్నారు.ఆయన వెంట సుధీర్ రెడ్డి ఉన్నారు

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా రమేష్ కుమార్



మరిపెడ,మార్చి 17,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం వీరారం పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న భూక్య రమేష్ కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు.జూన్ 2024 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించారు. రమేష్ కుమార్ స్వగ్రామం ఇదే మండలంలోని సోమల తండా గ్రామపంచాయతీ, కాగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసరుగా ఎంపికైన రమేష్ కుమార్ ను తోటి ఉద్యోగులు,మిత్రులు, గ్రామస్తులు అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి.



**- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి..**

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మరపెడలో రిలే నిరవధిక దీక్షలు ప్రారంభం.**

మరిపెడ,మార్చి 17,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరవధిక దీక్షలను ఆ సంఘం సీనియర్ నాయకులు మంద వెంకన్న పూలమాల వేసి ప్రారంభించారు.ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇరుగు రవి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించేంతవరకు గ్రూప్ 1,2,3 తో పాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు,అన్ని రకాల ఉద్యోగ భర్తీలను తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. మాదిగ,మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాష్ట్రంలో రెండు మంత్రి పదవులు ఏర్పాటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఓయూలో జరుగుతున్న నిరసన దీక్షలను ధ్వంసం చేసి ఓయూ విద్యార్థులను, ఎమ్మార్పీఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాదిగల వర్గీకరణ సమస్యను పరిష్కరించని యెడల రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ అధ్యక్షులు బాషిపంగు వీరబాబు, మరిపెడ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న,సంఘం నాయకులు ఎడెల్లి వెంకన్న, రంగన్న,తప్పెట్ల వెంకన్న, భాషిపంగు నాగరాజు, తప్పెట్ల సైదులు,మంద వెంకన్న,సీత వెంకన్న, వంగూరి బాబు,బాషిపంగు వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చాటి చెప్పిన అవుల సురేష్





**రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు.**

కొత్తగూడ మార్చి 17 (మేజర్ న్యూస్ (సూర్య)ముస్లింల పవిత్ర రంజాన్ మాంసంలో నిర్వహించేఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని విద్యుత్ శాఖలో ప్రైవేటు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నా ఆవుల సురేష్ చాటి చెప్పారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో భాగంగా సోమవారం కొత్తగూడలోని మజీద్ ఏ అర్ఫాత్ లో మండ ల కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆవుల సురేష్ ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేసి తాను పాల్గొని ఖర్జూరపండ్లు తినిపించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ పండుగా పవిత్రకు చిహ్నం అని రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాసదీక్ష లు వయస్సుతో తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరు నిష్టగా పాల్గొంటారన్నారు. పవిత్ర ఖరాన్ గ్రంథం ఆవిర్భవించిన మాసంలోనే రంజాన్ పండు గను నిర్వహించుకుంటారని ప్రతిఒక్కరు పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం సురేష్ ను ప్రతీ ఒక్కరు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో మత గురువు ముద్దసిర్, మత పెద్దలు మాజీ వార్డ్ మెంబర్ యాకుబ్ పాషా,వేంపల్లి యాకుబ్ పాషా,యాకుబ్ పాషా,సద్దాం,ఇమ్రాన్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలి

**.ప్రధానోపాధ్యాయురాలు స్వప్న**

**ఘనంగా ఆత్మీయ వీడ్కోలు**



నెల్లికుదురు మార్చి17 మేజర్ న్యూస్(సూర్య) రానున్నపదవ తరగతి పరీక్షలలోప్రతిభ కనబరిచి అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలని ప్రధానోపాధ్యాయురాలు స్వప్న అన్నారు.సోమవారం మండలంలోని మునిగలవీడు జడ్.పి.ఎస్.ఎస్ పాఠశాలలోప్రధానోపాధ్యాయురాలు స్వప్న ఆధ్వర్యంలోపదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వేడుక సమావేశాన్ని నిర్వహించారు.అనంతరంవారినిఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ జీవితంలోఉన్నత శిఖరాలను అధిరోహించడానికి పదవ తరగతి అనేది మొదటి మెట్టు అనిఅన్నారు.అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికిపరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత శాతాన్ని పొంది,అనుకున్న లక్ష్యం దిశగాశ్రద్ధగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి,రామస్వామి,సత్యనారాయణ,భవాని,సలీం,సుదర్శన్, మురళికృష్ణ, వెంకటేశ్వర్లు,యాకయ్య,రంజిత్ కుమార్,నాగరాణి,ప్రసాద్,అమర్, విజయసాగర్, వెంకట్రాములుతదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి...



కేసముద్రం, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): వడదెబ్బతో దుంపల రాజు(48) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.సోమవారం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద వంగర మండలం, ఉప్పరి గూడెం కు చెందిన మృతుడు రాజు గత నెల రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోయి తిరుగుతూ తిరుగుతూ కేసముద్రం వచ్చినట్లు తెలిపారు. మృతుడు రాజుకు సరిగా ఆహారం లేక , వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. రాజు మృతి విషయంలో ఎలాంటి అనుమానం లేదని మృతుని కొడుకు సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు.